కార్యదర్శివారి కార్యాలయము
ధర్మప్రచారపరిషత్తు-తిరుపతి

ఆర్.ఓ.సి.నెం. డిపి11/66/డిపిపి/2017 తా.17.04.2017

## కార్యవ్యవహారములు

**విషయము-** తిరుమల తిరుపతి దేవస్థానములు, ధర్మ ప్రచార పరిషత్తు, తిరుపతి, తిరుమలలో స్వామివారి చెంత అఖండహరి నామ సంకీర్తన భజన కార్యక్రమాల ఏర్పాటుకి ఉత్తర్వులు ఇచ్చుట-గురించి

**సూచిక-** 1) ధర్మకర్తలమండలి తీర్మానము నెం. 197 తా. 12-06.2006
2) ధ.ప్ర.ప. కార్యవ్యవహారములు డిపి11/2821/డిపిపి/2006 తా.03.07.2007.
3) ధ.ప్ర.ప. కార్యవ్యవహారములు డిపి11/176/డిపిపి/2013 తా. 17.06.2013
4) ధ.ప్ర.ప. కార్యవ్యవహారములు డిపి11/398/డిపిపి/2014 తా. 21.06.2014
5) ధ.ప్ర.ప. కార్యవ్యవహారములు డిపి11/300/డిపిపి/2015 తా. 25.01.2015
6) ధ.ప్ర.ప. కార్యవ్యవహారములు డిపి11/1297/డిపిపి/2015 తా. 22.08.2016

---

**ఉత్తర్వులు:**

తిరుమల తిరుపతి దేవస్థానములు, ధర్మప్రచారపరిషత్తు, తిరుపతి,వారు అఖండ హరి నామ సంకీర్తన కార్యక్రమాలు తా. 01.05.2017 నుండి తా. 31.05.2017 వరకు తిరుమలలో నిరంతరాయముగా భజనలు చేయుటకు దిగువ తెలిపిన బృందాలవారిని ఆయా తారీఖులలో ఆహ్వానించి వారికి ఒకొక్క రోజు ఏర్పాటు చేసి వారికి ప్రయాణ ఛార్జీలు (సాధారణ రైలు, బస్సు ఛార్జీలు కొరకు ఏక మొత్తములో క్రింద తెలిపిన **పైకము** ప్రకారము మాత్రమే) స్వామివారి దర్శన వసతి, అల్పాహారం, భోజనము, ఉచితముగా ఏర్పాటు చేయుటకు ఉత్తర్వులు ఇవ్వడమైనది.

ఆర్గనైజరు, ధ.ప్ర.ప., ఆస్థానమండపము, తి.తి.దే., తిరుమల వారు పై ఆహ్వానించిన భజన బృందాలవారికి పై సూచిక 1 ప్రకారము సౌకర్యములు ఏర్పాటు చేసి రాను పోను (సాధారణ రైలు, బస్సు ఛార్జీలు కొరకు ఏక మొత్తములో క్రింద తెలిపిన **పైకము** ప్రకారము మాత్రమే) ఇంప్రెస్టు నుండి ఏర్పాటు చేయుటకు, మరియు హాజరుకాని వారి స్థానములో కార్యక్రమాలకు ఇబ్బంది లేకుండా వేరొకరిని ఏర్పాటుకు ఉత్తర్వులు ఇవ్వడమైనది.

| **వ.నెం.** | **జిల్లాలు** | **పైకము (రూ)** |
|---|---|---|
| 1. | చిత్తూరు | 3000-00 |
| 2. | నెల్లూరు, కడప, అనంతపురము | 4000-00 |
| 3. | ఒంగోలు, గుంటూరు, కృష్ణా, కర్నూలు | 4500-00 |
| 4. | తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం ఖమ్మం, నల్గొండ, మహబూబునగర్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు | 5000-00 |
| 5. | విజయనగరం, శ్రీకాకుళం, కరీనంనగర్, నిజామాబాదు హైదరాబాదు, రంగారెడ్డి, వరంగల్, సంగారెడ్డి (మెదక్) | 5500-00 |
| 6. | అదిలాబాదు | 6000-00 |
| 7. | ఇతర జిల్లాలు | 4500-00 |

ఆహ్వానించిన భజన బృందాలు హాజరైనవారిని గుర్తించు నిమిత్తమై ఒరిజినల్ రేషన్‌కార్డు ఆర్గనైజరు వారికి చూపించి జిరాక్సు కాపీనొకదానిని తత్సంబంధిత ఆర్గనైజరువారికి సమర్పించి ఆకాపీని బిల్లుతో ఆడిట్‌కు సమర్పించ వలసినదిగా ఉత్తర్వులు ఇవ్వడమైనది

ఉప కార్యనిర్వహణాధికారి (వైకుంఠం) తి.తి.దే., తిరుమల వారు పై ఆహ్వానించిన భజన బృందాలవారికి ఉచితముగా స్వామివారి దర్శనము ఏర్పాటుకు ఉత్తర్వులు ఇవ్వడమైనది.

ఉపకార్యనిర్వహణాధికారి (కళ్యాణకట్ట), తిరుమల వారిని కోరుట ఏమనగా ప్రత్యేక క్యూలైనులో త్వరితగతిన క్షౌర వసతి ఏర్పాటుకు ఉత్తర్వులు ఇవ్వడమైనది

సహాయకార్యనిర్వహణాధికారి, (అన్నదానం క్యాంటిన్.) తి.తి.దే, తిరుమల వారు పై బృందాల వారికి ఆర్గనైజరు **ఇండెంట్ మేరకు అల్పాహారం** భోజనం ఏర్పాటుకు ఉత్తర్వులు ఇవ్వడమైనది.

ఆడిట్ ఆఫీసర్. పి.ఏ. (జి) తి.తి.దే., తిరుపతి వారు పై బిల్లులను ఆమోదించి పాస్ చెయ్యవలసినదిగా కోరడమైనది.

సం/-యన్.ముక్తేశ్వరరావు
కార్యదర్శి, ధ.ప్ర.ప.,

//ఉత్తర్వులు మేరకు //

18/4
అధీక్షకులు

18/04/17